రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

ఫిబ్రవరి 15, 2014

# ఒక పీడకల ముగిసింది

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

ఒక పీడకల చివరుకి ముగిసింది. ఢిల్లీలో ఇదివరకెన్నడూ చూడనటువంటి దౌర్భాగ్యపు రాష్ట్ర ప్రభుత్వం రాజీనామా చేసింది. ఆం ఆద్మీ పార్టీ (ఎ.ఎ.పి.) ప్రభుత్వం తమ రాజీనామాను లెఫ్టినెంట్ గవర్నర్ కు సమర్పించాలని నిర్ణయించింది. గత 49 రోజులు ఒక అసంప్రదాయక ప్రభుత్వం కొనసాగింది. దానికి ఒక ప్రణాళికగాని, ఒక సిద్ధాంత ప్రాతిపదికగానీ లేవు. అది ప్రజాకర్షణ, ఆవేశపూరిత చర్యలకు కట్టుబడిన ప్రభుత్వం.

'తెలివైన రాజకీయం, పరిపాలనా రాహిత్యం' అనేది ఢిల్లీలోని ఎ.ఎ.పి. ప్రభుత్వం యెక్క విధానం అనిపిస్తున్నది. ఈ ప్రభుత్వం ప్రజలచే ఎన్నుకోబడినది కాదు. దానికి 28 సీట్లు మాత్రమే ఉన్నాయి. బీజేపి దానికంటే పెద్ద పార్టీ. దాని ఆధిక్యతను నిరూపించుకోవడం కొరకు సిగ్గులేకుండా కాంగ్రెస్ పార్టీ మద్దతును తీసుకొన్నది. దాని ఎం.ఎల్.ఎ. లలో ఎక్కువమంది అనుభవం లేనివారు. వారికి పరిపక్వత లేదు. కొన్ని సందర్భాల్లో చాలా వింతగా వ్యవహరిస్తారు. వారికి పోరాడే మనస్థత్వం ఉన్నది, కానీ వారికి ఎటువంటి పాలనా విధానాల అనుభవం లేదు.

ఎ.ఎ.పి. ఢిల్లీలో మంచి నీటి సదుపాయాన్ని విస్తరించాలని నిర్ణయించిందా? ఢిల్లీలో ఆరోగ్య సదుపాయాలను పెంచడానికి ఒక పధకాన్నయినా సిద్ధం చేసారా? వాళ్ళు ఎప్పుడైనా క్రొత్త స్కూళ్ళు, కాలేజీలు పెట్టాలని అనుకోన్నారా? వాళ్ళు ఢిల్లీలో సాంకేతిక విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయాలని అనుకోన్నారా? ఢిల్లీ మెట్రోను తరువాతి స్థాయికి తీసుకెళ్ళే ప్రయత్నం చేసారా? నగరంలో మరిన్ని ఫ్లై ఓవర్లు, పి.డబ్ల్యు.డి. రోడ్లు నిర్మించాలనే ఆలోచన వారికి వచ్చిందా? పెద్ద నగరంలో నివసించేవారి జీవన ప్రమాణాలను ఇవన్నీ మెరుగు పరుస్తాయి. నిజానికి ఇవన్నీ పాలనామ్సాలు. 49-రోజులు మాత్రమే పాలించిన ప్రభుత్వానికి ఇవన్నీ ఆలోచనకు కూడా రాలేదు.

దాని ఉద్యమ విధానాలకు సంబంధించిన అంశాలపైనే అది దృష్టి సారించింది. అది హోం మంత్రికి వ్యతిరేకంగా, లేఫ్టినెంటు గవర్నరుకు వ్యతిరేకముగా, పోలీసు కమిషనరుకు వ్యతిరేకముగా, ఆఫ్రికా మహిళలకు వ్యతిరేకముగా ఉద్యమించింది. తప్పుడు ఆరోపణలను సృష్టించడం, కొందరిని శత్రువులుగా ఊహించుకోవడం, అటువంటి ఊహాగానాలతో వారిపై ఉద్రేకమైన ప్రచారం చెపట్టడం. దాని నాయకులు మాత్రమే నిజాయతీ పరులు, మిగిలిన వారందరూ లోపడేవారు అన్న దురహంకారం దానికి ఉండేది. అది ప్రభుత్వంలో ఉన్న ప్రతి రోజు దాని పరపతిని కోల్పోతూవచ్చింది. సచివాలయంలో కూర్చొనే దాని నాయకులు విస్చిన్నకర వాదులని ఆ పార్టీకి తెలిసిపోయింది. వారు రోడ్లకే సరిపోయేవారు. అలా వారు తాము బయటకు పోయేందుకు వీలుగా ఉండే ద్వారాన్ని తయారు చేసుకొన్నారు. దాని లోక్పాల్ బిల్లును చివరి రోజు వరకు అతిగుప్తంగా ఉంచారు. దాని స్వరూపం కేంద్రంలో తయారు చేసిన బిల్లు రూపంతో పోలిస్తే పెద్ద మార్పేమీ లేదు, కానీ దాని బిల్లు కేంద్ర బిల్లుతో పోలిస్తే చాలా విప్లవాత్మకమైనదని ప్రచారం చేసారు. సాంప్రదాయ విరుద్ధంగా దానికి చట్ట రూపం ఇవ్వడానికి ప్రయత్నించి, వారు అనుకోన్నట్టు రాజీనామా చేసేందుకు ఒక సాకును వెతుక్కొన్నారు.

ఎ.ఎ.పి. ప్రభుత్వం బయట పడింది. ప్రత్యామ్నాయ రాజకీయాల కొరకు ఆశించినవారి ఆశలను అడియాశలు చేసింది. దాని ప్రత్యామ్నాయ రాజకీయాలు ప్రజాకర్షణ, ఆవేశపూరిత చర్యలు, తప్పుడు ప్రచారం, కానీ సుపరిపాలన మాత్రం సున్నా. భగవంతుడా, ఇప్పటికైనా ఈ పీడకల ముగిసింది.

✶✶✶✶✶